ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 4-2-2026 పేజీ :16



# అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

12




## మేయర్ అభ్యర్థి ప్రకటన పై మూడు పార్టీలు మౌనం?

- కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు నో టికెట్
- బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షం పేరు నిలబెడుతుందా
- బీజేపీ పార్టీ ప్రజల్లో పుంజుకుంటుందా

“ మంచిర్యాల కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో,ప్రధాన మూడు రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ ఇంకా మేయర్ అభ్యర్థిని ప్రకటించకపోవడం రాజకీయ వర్గాల్లో అనేక అనుమానాలకు తావిస్తోంది. వ్యూహాత్మక మౌనం వెనుక గెలుపు లెక్కలున్నాయా?లేక అంతర్గత గందరగోళమా? అన్న ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో చర్చకు వస్తున్నాయి.

### కాంగ్రెస్‌లో టికెట్ల రాజకీయం!

అధికార కాంగ్రెస్ పార్టీలో ఈసారి “సీనియర్లకు నో టికెట్” అన్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. అనపర్తి రాజేష్,సత్తార్,అశోక్ తేజ వంటి నాయకులతో పాటు మాజీ పురపాలక సంఘం ఛైర్పర్సన్ మామిడిశెట్టి వసుంధర రమేష్,పార్టీలో ఒక వెలుగు వెలిగిన నేతగా గుర్తింపు పొందిన రావుల ఉప్పలయ్య వంటి వారు టికెట్ ఆశించి నిరాశకు గురైనట్టు సమాచారం.పార్టీని నమ్ముకున్న పాత క్యాడర్‌లో “నిర్ణయాలు ఎవరి కోసం?” అన్న అసంతృప్తి పెరుగుతోంది.గెలుపు గుర్రాలకే టికెట్లు అన్న విధానం,పార్టీకి సేవ చేసిన వారిని పక్కన పెట్టినట్టుగా కనిపిస్తోంది.



05

### బిఆర్ఎస్ గత ఓటు బ్యాంకుపై ఆశలు!

గత ప్రభుత్వంలో కొన్ని హామీలు నెరవేరకపోయినా, కాంగ్రెస్–బీజేపీలపై ప్రజల్లో ఉన్న అసంతృప్తి తమకు కలిసి వస్తుందని బిఆర్ఎస్ భావిస్తోంది. “రెండు పార్టీల కంటే మేమే మెరుగైన ప్రత్యామ్నాయం” అన్న భావన ప్రజల్లో ఉందన్న ఊహాగానాలతో బిఆర్ఎస్ నేతలు ధీమాగా ఉన్నారు.అయితే అభ్యర్థి ప్రకటనలో జాప్యం ఆ ధీమాకు పరీక్షగా మారింది.

## నేను విన్నాను.. నేను ఉన్నాను

### ప్రజల సమస్యే ప్రభుత్వ ప్రాధాన్యం

- నూతన కలెక్టర్ పాలన! మారుతున్న ప్రభుత్వ కార్యాలయాల ముఖచిత్రం
- పెండింగ్ ఫైళ్లకు చెక్... ప్రభుత్వ కార్యాలయాల్లో క్రమశిక్షణ
- ప్రజల సమస్యే ప్రాధాన్యం: కలెక్టర్ నిర్ణయాలతో వేగం పెరిగిన పరిపాలన
- ఆకస్మిక తనిఖీలు, కఠిన చర్యలు... అధికారుల్లో బాధ్యతాభావం పెంపు
- భయం కాదు బాధ్యత జిల్లా పరిపాలనకు కొత్త దిశ

04

## మహిళల సమస్యలపై ప్రత్యేక దృష్టి

సారిస్తూ, పరిష్కరించేలా కృషి చేయాలి

ఆదిలాబాద్ అతివలకు అండ గా షీ టీం

మహిళలు, యువతులు, చి న్నారుల భద్రతకై రక్షణకై "షీ టీం"

పోలీస్ అక్క ద్వారా 5 బాల్య వివాహాలు నిలిపివేత

56 అవగాహన కార్యక్రమాలు

45 గ్రామాల సందర్శన

51 మంది రెడ్ హ్యాండెడ్ గా పట్టివేత

విద్యార్థినిలకు సైబర్ క్రైమ్, సో షల్ మీడియా ఫ్రాడ్ ల పై అవ గాహన

మహిళలకు షీ టీం సహాయా ర్థం 8712659953 కి సంప్ర దించాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

12

# రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారించాలి

**తెలంగాణ యునైటెడ్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ (నాన్ పొలిటికల్ జేఏసీ)**

**రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు**



**మంచిర్యాల,3, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారించాలని తెలంగాణ యునైటెడ్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ (నాన్ పొలిటికల్ జేఏసీ) నాయకులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా తమ సమస్యల పరిష్కారానికి ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం విస్మరించడం దురదృష్ట కరమన్నారు. ఆటో డ్రైవర్లపై ట్రాఫిక్, పోలీస్, ఇతర శాఖల ద్వారా అనవసర వేధింపులు, జరిమానాలు, కేసులు పెరిగిపోతున్నాయని, దీంతో ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేసింది. ప్రధాన డిమాండ్లుగా.. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని హైదరాబాద్ జిల్లాలో ఆటో డ్రైవర్లపై జరుగుతున్న వేధింపులను వెంటనే నిలిపివేయాలని, ఆటో డ్రైవర్ల జీవనోపాధికి భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు ఆందోళన కార్యక్రమాల వివరాలను వివరించారు. ఈనెల 5 న ఉదయం 10 గంటలకు మహా ధర్నా, 6 న ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం ముట్టడి 7 న ఉదయం 10 గంటలకు వరంగల్‌లో నిరసన, 8 న ఉదయం 10 గంటలకు మెదక్‌లో ఆందోళన, 9 న ఉదయం 10 గంటలకు మంచిర్యాల జిల్లాలో నిరసన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించకపోతే, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలంగాణ యునైటెడ్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ (నాన్ పొలిటికల్ జేఏసీ) హెచ్చరించింది. ఈ కార్యక్రమాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘం పిలుపునిచ్చింది.

# ప్రజా సమస్యలు, ప్రభుత్వ శాఖల పనితీరుపై ఆర్టీఐ చట్టం



**ఆసిఫాబాద్,ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** సమాచార హక్కు చట్టం2005 కింద దరఖాస్తుదారులకు పూర్తి సమాచారం అందించని ప్రభుత్వ అధికారులపై పోలీసు కేసులు నమోదు చేసే నిబంధన ఉందా లేదా? అనే కీలక అంశంపై తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ కార్యాలయంలో ఆర్టీఐ యాక్టివిస్ట్ దుర్గం శరత్ చంద్ర కమిషన్ కార్యాలయంలోని పీఐఓ అధికారికి అధికారికంగా ఆర్టీఐ దరఖాస్తు సమర్పించినట్లు తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా, కౌటాల మండలం, తాటినగర్ గ్రామానికి చెందిన శరత్ చంద్ర గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా సమస్యలు, ప్రభుత్వ శాఖల పనితీరుపై ఆర్టీఐ చట్టాన్ని వినియోగిస్తూ సమాచారం సేకరిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే ఆర్టీఐ చట్టం అమలులో చోటుచేసుకుంటున్న లోపాలు, అధికారుల నిర్లక్ష్య ధోరణి, కమిషన్ స్థాయిలో తీసుకుంటున్న చర్యలపై సమగ్ర స్పష్టత రావాలనే ఉద్దేశంతో ఆయన ఈ దరఖాస్తు వేసినట్లు చెప్పుకొచ్చారు. ఆర్టీఐ దరఖాస్తులో ప్రస్తావించిన కీలక అంశాలు తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమిషన్ కార్యాలయంలోని పీఐఓ అధికారికి అందజేసిన దరఖాస్తులో దుర్గం శరత్ చంద్ర పలు కీలక ప్రశ్నలను లేవనెత్తారు. ముఖ్యంగా, ఆర్టీఐ చట్టం ప్రకారం పూర్తి సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన అధికారులపై పోలీసు కేసు నమోదు చేసే చట్టపరమైన నిబంధన ఉందా? అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని కోరారు. అదేవిధంగా, ఒకవేళ అటువంటి నిబంధన అమల్లో ఉంటే, దానికి సంబంధించిన కమిషన్ కార్యాలయంలో ఉన్న అధికారిక ఆదేశాలు, లేఖలు, సర్క్యులర్ కాపీలను తనకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఆ సమాచారాన్ని అందించలేని పరిస్థితి ఉంటే, దానికి గల కారణాలను కూడా వ్రాతపూర్వకంగా తెలియజేయాలని దరఖాస్తులో పేర్కొన్నారు. 20182026 మధ్యకాల ఆర్టీఐ దరఖాస్తులు, అప్పీల్స్‌పై వివరాల డిమాండ్ ఈ దరఖాస్తులో మరో ముఖ్య అంశంగా, 2018 సంవత్సరం నుండి 2026 సంవత్సరం వరకు తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమిషన్ కార్యాలయంలో ఎన్ని ఆర్టీఐ దరఖాస్తులు మరియు అప్పీల్స్ దాఖలయ్యాయో పూర్తి వివరాలను ఇవ్వాలని కోరారు. అదే విధంగా, ప్రస్తుతం కమిషన్‌లో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి? ఇప్పటివరకు ఎన్ని కేసులపై విచారణ పూర్తి చేశారు? ఎంతమంది ప్రభుత్వ అధికారులపై జరిమానాలు (ఫైన్లు) విధించారు? ఆ జరిమానాలకు సంబంధించిన కేసు నంబర్లు, తేదీలు, పూర్తి వివరాలు ఏమిటి? అన్న అంశాలపై సమగ్ర సమాచారం ఇవ్వాలని ఆయన తన దరఖాస్తులో స్పష్టంగా పేర్కొన్నట్లు తెలిపారు. సెక్షన్ 19(3) ప్రకారం అప్పీల్స్‌పై చర్యలపై స్పష్టత కోరుతూ..ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 19(3) ప్రకారం, తప్పుడు సమాచారం ఇచ్చిన లేదా అసంపూర్ణ సమాచారం అందించిన అధికారులపై అప్పిలేట్ అధికారికి అప్పీల్ దాఖలు చేసిన సందర్భాల్లో, సంబంధిత కమిషన్ అధికారి విచారణ జరిపి పూర్తి సమాచారం ఇవ్వాలని పీఐఓ అధికారులను ఆదేశించినా, ఆ అధికారులు ఆదేశాలను అమలు చేయని పరిస్థితుల్లో దరఖాస్తుదారు ఎవరిని సంప్రదించాలి? అనే అంశంపై కూడా ఆయన స్పష్టత కోరారు. అలాగే, అటువంటి సందర్భాల్లో ఆర్టీఐ దరఖాస్తుదారులకు సంబంధిత అధికారులు ఎలాంటి మార్గదర్శకాలు, సలహాలు ఇస్తారు? పూర్తి సమాచారం పొందేందుకు ఏ న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని సూచిస్తారు? అనే వివరాలను కూడా తెలియజేయాలని శరత్ చంద్ర విజ్ఞప్తి చేశారు. ఆర్టీఐ చట్టం అమలుపై ప్రజా అవగాహనకు దోహదం ఆర్టీఐ యాక్టివిస్ట్ శరత్ చంద్ర వేసిన ఈ దరఖాస్తు ద్వారా, కేవలం వ్యక్తిగత సమాచారం మాత్రమే కాకుండా, ఆర్టీఐ చట్టం అమలులో ఉన్న లోపాలు, ప్రభుత్వ అధికారుల బాధ్యతలు, ఆర్టీఐ కమిషన్ పాత్ర వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కలిగే అవకాశం ఉందని పలువురు సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ దరఖాస్తుపై తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమిషన్ కార్యాలయం ఎలాంటి స్పందన ఇస్తుందో, కోరిన సమాచారాన్ని ఏ రూపంలో అందిస్తుందో అన్న అంశంపై రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చ కొనసాగుతున్న నెలకొన్న సంసిద్ధత తెలియాల్సి ఉంది.



# భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా!

# ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు

**నార్లాపూర్‌లో అభివృద్ధి బాటలో కీలక ముందడుగు:సర్పంచ్ బాపూజీ**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ నార్లాపూర్ గ్రామం అభివృద్ధి దిశగా కీలక ముందడుగు వేసింది. గ్రామంలో సాగునీటి వసతులు మెరుగుపరచడం, రైతుల జీవనోపాధిని బలోపేతం చేయాలనే లక్ష్యంతో సర్పంచ్ మొహుర్లె బాపూజీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న కుంట పనులకు భూమి పూజ నిర్వహించి,ఎంపిటి విధానంలో కుంట నిర్మాణ పనులను అధికారికంగా ఆయన ప్రారంభించినట్లు తెలిపారు. వర్షాలపై ఆధారపడి సాగు చేస్తున్న నార్లాపూర్ రైతులకు ఈ కుంట ఉపయోగకరంగా మారనుందని భావించారు. కుంట ద్వారా వర్షపు నీరు నిల్వ కావడంతో భూగర్భ జలాల స్థాయి పెరగడంతో పాటు సమీప పొలాలకు తగినంత తేమ అందుతుందని గ్రామస్తులు,పలువురు చెబుతున్నారు. దీంతో పంటల దిగుబడులు పెరిగి, రైతుల ఆదాయం మెరుగుపడే అవకాశాలు ఉన్నాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధిహామీ ఈ పనుల ద్వారా కూలీలకు గ్రామంలో ఉపాధి అవకాశాలు కలుగుతాయని, ఉపాధి హామీ పథకం ఉద్దేశం నెరవేరుతోందని పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామ అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం మరింత పెరుగుతుందని, గ్రామం సుస్థిర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మొహుర్లె బాపూజీ మాట్లాడుతూ..గ్రామంలో నీటి వనరుల అభివృద్ధే ప్రథమ ప్రాధాన్యమని అన్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, కుంట పూర్తయ్యాక గ్రామానికి దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. గ్రామంలోని మౌలిక వసతుల అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం పంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు శంకర్, రాజ్ కుమార్, గ్రామ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన సర్పంచ్ మాడవి రాజేష్

**తిర్యాని, ఫిబ్రవరి 03( ప్రజా జ్యోతి ) :** మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ మాడవి రాజేష్ మంగళవారం పరిశీలించారు. నిర్మాణాల నాణ్యతను తనిఖీ చేసిన ఆయన, పనుల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. లబ్ధిదారులు సకాలంలో నిర్మాణాలను పూర్తి చేసుకునేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, కార్‌బార్ తిరుపతి, వార్డు సభ్యులు, లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లాలో టీఆర్‌పీ అభ్యర్థులకు బిఫామ్స్ అందజేసిన కొమ్ముల ప్రవీణ్ రాజ్



**మంచిర్యాల, 3, ఫిబ్రవరి( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా పరిధిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) తరఫున మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు పార్టీ అధికారిక బిఫామ్స్ లను మంగళవారం అందజేశారు. 27వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న ఏ. రూపవతి అభ్యర్థికి, అలాగే 6వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న డి. సునీత అభ్యర్థులకు బిఫామ్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్టేట్ సెక్రటరీ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ కొమ్ముల ప్రవీణ్ రాజ్‌లిపాల్గొని అభ్యర్థులకు బిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజల సమస్యలను శాసనసభ, మున్సిపాలిటీ స్థాయిల్లో గట్టిగా వినిపించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన లక్ష్యంగా అభ్యర్థులు పని చేయాలని ఆయన సూచించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు టీఆర్‌పీ అభ్యర్థులను ఆదరించి ఆశీర్వదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా టీఆర్పీ అధ్యక్షులు మహేష్ వర్మ గారు, శ్రీనివాస్, బి రవీందర్,, యువత ఆక్టివిటీస్ దినకర్,, సోషల్ మీడియా ఇన్చార్జ్ లతీఫ్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యాక్సినేషన్ ఆరోగ్య సమస్యల సమీక్ష!



**మంచిర్యాలరూరల్/జైపూర్ ఫిబ్రవరి03(ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇంచార్జి అధికారిని డా.ఎస్.అనిత శుక్రవారం జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు కేజీబీవీ జైపూర్ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా జైపూర్ పీహెచ్‌సీలో డాక్టర్ ముస్తఫాతో కలిసి వ్యాక్సినేషన్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, టీకాల ప్రాముఖ్యతపై సిబ్బందికి అవగాహన కల్పించారు.100 శాతం గర్భవతుల నమోదు, టీకాల నిర్వహణ, వ్యాక్సిన్లను తగిన ఉష్ణోగ్రతలో నిల్వ చేయడం, వ్యాక్సిన్ క్యారియర్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఐఎల్ఆర్ డీఫ్రిజిల ఉపయోగం,పిల్లల వివరాలను యూవిన్ పోర్టల్‌లో నమోదు చేయడంపై సూచనలు చేశారు.జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు, పురోగతిని కూడా సమీక్షించారు. అనంతరం జైపూర్ కేజీబీవీ పాఠశాలను సందర్శించి ప్రిన్సిపల్ పనిబాతో కలిసి విద్యార్థులకు ఆరోగ్యానికి సంబంధించి పలు సూచనలు చేసారు.ముఖ్యంగా బాలికలు రక్తహీనతకు గురికాకుండా ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని సక్రమంగా తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత,చేతులు సబ్బుతో కడుక్కోవడం,దోమల ద్వారా వ్యాపించే మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా వంటి వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. పాఠశాల పరిసరాలు, వంటశాల పరిశుభ్రత, తాగునీటి వినియోగం, ఆహార పదార్థాల నిల్వలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డెమో బుక్క వెంకటేశ్వర్‌ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో డా. వంశీకృష్ణ, డా.ముస్తఫా, ఆరోగ్య కార్యకర్తలు, లెక్చరర్లు, జైపూర్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ తో పాటుగా సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్ణీత మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనమందించాలి.



**జన్నారం,ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి) :** నిర్ణీత మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన బోధనమందించాలని పిఎం పోషణ్ ఇన్వెస్టిగేటర్ ఎండి సాజిద్ తెలిపారు.సోషల్ ఆడిట్ లో భాగంగా మంగళవారం రోజున మండలంలోని కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.విద్యార్థుల కు అందించే భోజనం నాణ్యంగా మరియు పోషకాలతో కూడి ఉందో లేదో పరిశీలించారు. అలాగే వంటగదిని, వంట పాత్రలు మరియు వడ్డించే పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. పాఠశాలలోని రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజన వివరాలను ఉపాధ్యా యులను, విద్యార్థులను, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలని అడిగి తెలుసుకొని, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ సుధాకర్ నాయక్, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, నాగలక్ష్మి, సి ఆర్ పి నీలం శేఖర్ లు పాల్గొన్నారు



## మునిసిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి

### ఆసిఫాబాద్ మునిసిపల్ బరిలో బీఆర్ఎస్ అభ్యర్థులు

### బీ-ఫామ్స్ అందజేసిన: ఎమ్మెల్యే కోవలక్ష్మి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ మునిసిపల్ అభివృద్ధే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యం. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారదర్శక పాలన అందించడమే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల కర్తవ్యం అని ఎమ్మెల్యే కోవా లక్ష్మీ ఆకాంక్షించారు. ప్రతి వార్డులో పార్టీ అభ్యర్థులను గెలిపించి, మునిసిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కోరారు. ఆసిఫాబాద్ మునిసిపల్ కార్యాలయంలో బీఆర్ఎస్ మునిసిపల్ కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి మునిసిపల్ కమిషనర్ డి. గజానంద్ కి, రిటర్నింగ్ ఆఫీసర్ ఉషన్నకి బీ–ఫామ్ పత్రాలను ఎమ్మెల్యే కోవ లక్ష్మి సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు జాబరి రవీందర్, పార్టీ నాయకులు మర్సకోల సరస్వతి, పొన్నాల నారాయణ, సందీప్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం: బిఫారాలు అందజేత



**ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల బిఫారాలను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మంగళవారం ఎన్నికల అధికారికి అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీర శ్యాం నాయక్, పార్టీ ఎన్నికల ఇన్‌చార్జిలు ఆమెతో కలిసి పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ గజానంద్‌కు బిఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలమైన అభ్యర్థులతో ఎన్నికల బరిలోకి దిగుతున్నదని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని, ప్రజల ఆశీర్వాదంతో పార్టీ ఘన విజయం సాధిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపాలిటీ అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి" కథనానికి స్పందించిన అధికారిక యంత్రాంగం

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి03(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల కార్పొరేషన్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న అధికారుల సమాచారం ప్రజలకు తెలియపరచడంలో పౌర సమాచార అధికారి కొంత జాప్యం చేస్తున్నారన్న విషయాన్ని గ్రహించిన "ప్రజా జ్యోతి పత్రిక " సారూ అధికారుల సమాచారం తెలుపరా "అనే కథనాన్ని ప్రచురించింది.పత్రికా కథనానికి స్పందించిన పౌర సమాచార అధికారి అధికారుల సమాచార బోర్డను ఏర్పాటు చేశారు.

# నేను విన్నాను.. నేను ఉన్నాను



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** జిల్లాలో అక్రమాలు, నిర్లక్ష్యంపై కలెక్టర్ చర్యల తీసుకోవడంతో అధికార యంత్రాంగంలో ఆందోళన నెలకొంది. ఫిర్యాదులు అందిన వెంటనే ఆకస్మిక తనిఖీలు, వివరణల కోరడం ప్రారంభించారు. పనిలో అలసత్వం చూపిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ చర్యలతో స్పష్టం అవుతోంది. దీంతో విధుల నిర్వహణలో అధికారులు మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. పరిష్కారంలో మగ్గిన రోజులూ ఆలస్యాలు, ఫైళ్ల గుట్టలు, కార్యాలయాల చుట్టూ తిరిగే ప్రజలు ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల సాధారణ దృశ్యాలు. కానీ ఇప్పుడు ఆ దృశ్యం నూతన కలెక్టర్ బాధ్యతలతో నెమ్మదిగా మారుతోంది.ఆ మార్పుకు కారణం నూతన బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యలకు, స్పష్టమైన నిర్ణయాలే. ఉదయం కార్యాలయ వేళ మొదలయ్యే క్రమశిక్షణ నుంచి, సాయంత్రం వరకూ పనుల పురోగతిపై నిఘా కొనసాగుతోంది. సమయానికి కార్యాలయాలకు రాని అధికారులు, సిబ్బందిపై హెచ్చరికలు మాత్రమే కాదు, అవసరమైన చోట చర్యలకూ కలెక్టర్ వెనుకాడటం లేదన్నది గమనార్హం. పెండింగ్ ఫైళ్లను రోజులు, నెలలు తిప్పే పద్ధతికి చెక్ పెడుతూ, నిర్ణీత గడువుల్లో పనులు పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ప్రజలు భావిస్తున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను, ఫైళ్లను అలసత్వం లేకుండా నేరుగా పరిష్కార దిశగా నడిపిస్తున్నారనేది ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతి సమీక్ష సమావేశంలో ప్రజల సమస్యే ప్రభుత్వ ప్రాధాన్యం అన్న భావనను కలెక్టర్ అధికారుల మనసుల్లో తెస్తున్నారు. ఆకస్మిక తనిఖీలతో కార్యాలయాల పద్ధతి మారి, అధికారులు మరింత బాధ్యతతో పనిచేసే పరిస్థితి ఏర్పడింది. నిర్లక్ష్యం వహించిన వారికి కఠిన చర్యలు తీసుకుంటూనే, నిజాయితీగా పని చేసిన అధికారులను ప్రశంసించడం ద్వారా పని చేయాలన్న ఉత్సాహాన్ని పెంచుతున్నారు.దీంతో కార్యాలయాల్లో భయం కాదు, బాధ్యత పెరుగుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ మార్పును ప్రత్యక్షంగా అనుభవిస్తున్నది ప్రజలే అని చెప్పడంలో సందిగ్ధత అక్కర్లేదన్నది అతిశయోక్తి కాదు. పనుల కోసం రోజులు తిరగాల్సిన అవసరం తగ్గి, సేవలు సకాలంలో అందుతున్నాయని వారు చెబుతున్నారు. కలెక్టర్ చర్యలు ఇప్పుడు భయంగా కాకుండా, జిల్లా పరిపాలనకు కొత్త దిశగా మారిందన్న భావన ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా వినిపిస్తోంది.

### కలెక్టర్ చర్యలు అధికారుల్లో వణుకు మొదలు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ బి.వినోదను జిల్లా కలెక్టర్ కె.హరిత సస్పెండ్ చేశారు. ఆకస్మిక తనిఖీలో ప్రిన్సిపల్ విధులకు గైర్హాజరు కావడం, ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయం విడిచిపెట్టడం వెలుగులోకి వచ్చింది. విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ తరగతులు జరగకపోవడం, విద్యార్థులు అపరిశుభ్రమైన పరిస్థితుల్లో ఉండటం, నాణ్యతలేని ఆహారం అందించడం వంటి అంశాలు తేలాయి. విద్యార్థులతో వ్యక్తిగత పనులు చేయించడం, హాస్టల్లో సీసీ కెమెరాల వ్యవహారం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ నేపథ్యంలో ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ చర్యతో జిల్లాలోని అధికారుల్లో వణుకు మొదలైందన్న చర్చ జిల్లాలో జోరుగా సాగుతోందన్నది ఇలాంటి చర్యలతో తెలుస్తోంది.

# అప్పుడే నీకు నిండునూరేళ్లు నిండాయార కన్నయ్యా

**యువకుల సామాజిక బాధ్యత**

**చిన్న వాంకిడి గ్రామంలో అక్షిత్ కుమార్ కన్నుమూత**

**యువకులు కలిసి కుటుంబానికి రూ. 19,650- ఆర్థిక సాయం**



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** తల్లి ప్రేమలో ప్రతిరోజూ తన చిన్న బుడిబుడి అడుగులతో కనువిందు చేసే వచ్చీరాని అర్థం కాని మాటలతో నవ్వించే ఆ పసికందు గుండె ఊపిరిని కెనాల్ కాలువ పొట్టన పెట్టుకుంది. ముద్దు కొడుకు చేతిని పట్టుకుని, నవ్వులతో పెంచిన ఆ కొడుకు నేడు ఆ కొడుకును కాటికి పంపే పరిస్థితి ఏ తల్లిదండ్రులకు రావొద్దని భగవంతున్ని వేడుకుందాం.. అందులో పడితే ప్రాణాలు పోతాయని ఆ పసికందు శ్వాసకు తెలియదు అందుకే తెలియక పడి మృత్యువు వెంటాడింది, శ్వాస విడిచిపెట్టాడు.కన్న తల్లి రోదనతో తన గుండె పగిలింది.అప్పుడే నీకు నిండునూరేళ్లు నిండాయార కన్నయ్యా అంటూ ఆ తల్లి పేగు తల్లడిల్లింది. మౌనంగా, కంకణం లేని ఏడుపుతో ఎవరూ మానవరాదు. గ్రామం నిండా ఆవేదన తల్లి కన్నీళ్లు కలిసిపోయి ఒక్క నిరంతర విషాదం కటకటలుగా మసకబారింది. పక్క పక్కన ఉన్న వేరే తల్లీ తల్లులు, గ్రామస్థులు, ఎవరు అయినా ఆ దృశ్యం చూసి హృదయం కణ్ణం అయ్యిపోయారు. తల్లి ఒంటరిగా ఈ శోకాన్ని తట్టుకుంటూ, దేవుడి వద్ద తన పిల్లాడి ఆత్మ కోసం ప్రార్థిస్తుంది. వాంకిడి మండలం చిన్న వాంకిడి గ్రామంలో సోమవారం సాయంత్రం గుండెను పిండేసే, గాయపెట్టే ఘటన చోటుచేసుకుంది. సోనేరావ్ ఏకైక కుమారుడు అక్షిత్ కుమార్ స్కూల్ నుండి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పక్కన ఉన్న కెనాల్ కాలువలో పడి మృతి చెందాడు.సంఘటన తెలిసిన వెంటనే కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.ఈ కష్ట విషాద సమయంలో, గ్రామ యువకులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. వారు కలిసి రూ. 19,650 నగదును కుటుంబానికి అందచేసి మానవత్వాన్ని చాటుకున్నారు. యువకుల ఈ సహకారం కేవలం ఆర్థిక మద్దతే కాదు, మానవత్వానికి, సామూహిక బాధ్యతకు జీవంతమైన ఉదాహరణ అని గ్రామస్తులు అభినందించారు.గ్రామస్తులు కూడా ఈ సంఘటనను చూసి సానుభూతితో స్పందించారు. వారు మాట్లాడుతూ..ఇలాంటి సంఘటనలలో ప్రతి ఒక్కరి మద్దతే కుటుంబానికి దిక్సూచన, మన సమాజానికి స్ఫూర్తి అని తెలిపారు. ఈ సంఘటన చిన్న వాంకిడి గ్రామంలో సామూహిక మానవత్వం, యువకుల సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.



## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు ఆందోళన చెందకండి

**మంచిర్యాల, 3,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఫండ్ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నిర్వహిస్తున్నారు. ప్రతి నెల మొదటి తేది నాడు దేశం లో నివసిస్తున్న కోల్ పెన్షనర్స్ కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నోడల్ బ్యాంక్ వారు వివిధ బ్యాంక్ ఖాతాలో ఉన్న పెన్షనర్స్ కు పెన్షన్ చెల్లిస్తున్నారు. ఈనెల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇతర బ్యాంక్ లో పది నెల పెన్షన్ తీసుకునే పెన్షన్ ఖాతా దారులకు ప్రతి నెల పెన్షన్ జమ కాక పోవడంతో రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర వ్యధకు లోనవుతున్నారు. దుర్భిక్షం లో అధిక మాసం అనే సామెత రాగా కేవలం పెన్షన్ పై జీవించే వారికి త్వరగా పెన్షన్ చెల్లించడానికై కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ గోదావరి ఖని అధికారులను సంప్రదించగా కొంత మంది పెన్షనర్ల పేర్లు సాంకేతిక కారణాల వలన కంప్యూటర్ తీసుకోక పోవడంతో పెన్షన్ జమ కాలేదని తెలిపారు.త్వరలో ఈ సమస్యను పరిష్కరించి పెన్షన్ ఇవ్వబడుతుందని సీఎంపిఫ్ అధికారులు హామీ ఇచ్చినట్లు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా గౌరవాధ్యక్షులు రాళ్లబండి రాజన్న ఒక ప్రకటనలో వివరించారు.

## కోల్ మైన్స్ పెన్షన్ అంశంపై ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు

**ఫిబ్రవరి 27న తదుపరి విచారణ**

**మంచిర్యాల, 3, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** కోల్ ఇండస్ట్రీస్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఈ కేసును గౌరవ న్యాయమూర్తులు జస్టిస్ సి. హరి శంకర్, జస్టిస్ ఓం ప్రకాశ్ శుక్లాలతో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషనర్ల వాదనలు ప్రధానంగా కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్ 1998 లోని క్లాజ్ (22) ఆధారంగా ఉన్నాయని కోర్టు పేర్కొంది. ముఖ్యంగా క్లాజ్ 22(2) ప్రకారం, కోల్ మైన్స్ ఫ్యామిలీ పెన్షన్ స్కీమ్ 1971 కింద కుటుంబ పెన్షన్ పెంపు, సవరణల కోసం చర్యలు ప్రారంభించాల్సిన బాధ్యత కమిషనర్‌పై ఉందని పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అయితే, కోర్టు ప్రశ్నించిన సందర్భంగా 1971 కుటుంబ పెన్షన్ స్కీమ్ సంబంధిత పూర్తి రికార్డులు ప్రస్తుతం అందుబాటులో లేవని ప్రతివాదుల తరపు న్యాయవాదులు తెలిపారు. ఈ నేపథ్యంలో కేసును 2026 ఫిబ్రవరి 27న సప్లిమెంటరీ లిస్టులో భాగంగా పాక్షికంగా వినిపించి తుది నిర్ణయానికి తీసుకువస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. కేసు తుది నిర్ణయం కోసం అవసరమైన అన్ని సంబంధిత డాక్యుమెంట్లు, పథకాల నిబంధనలు, ఆధారాలను రెండు పక్షాలు తప్పనిసరిగా రికార్డులో ఉంచాలని కోర్టు ఆదేశించింది. ఇకపై అనవసర వాయిదాలు ఉండవని, తదుపరి విచారణలో అందుబాటులో ఉన్న పత్రాల ఆధారంగానే తీర్పు ఇస్తామని స్పష్టం చేసింది. అలాగే, రెండు పక్షాలు తమ వాదనలను ఐదు పేజీలకు మించని సంక్షిప్త నోట్ల రూపంలో దాఖలు చేయాలని, ఆధారంగా ఉంచే న్యాయ నిర్ణయాల ప్రతులను సరైన ఇండెక్స్‌తో సమర్పించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.



## పని ప్రదేశాలలో మహిళలను లైంగిక వేధింపులకు గురి చేసే వారిపై చట్టపరమైన చర్యలు

**జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**



**మంచిర్యాల, 3,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పని ప్రదేశాలలో మహిళలను లైంగికంగా వేధించే వారిపై పోష్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. మహిళలు లైంగిక వేధింపుల నిరోధక చట్టం పాస్ - 2013 పై అవగాహన కలిగి ఉండాలని, పని ప్రదేశాలలో మహిళలకు భద్రత, గౌరవం, సమానత్వం కల్పించడమే లక్ష్యంగా చట్టం రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమలలో, వాణిజ్య, వ్యాపార సముదాయాలలో, షాపింగ్ మాల్స్, జిన్నింగ్ మిల్లులు, ఇతర పని ప్రదేశాలలో పని చేసే మహిళలు లైంగిక వేధింపులకు గురైతే బాధిత మహిళలు నిర్భయంగా అంతర్గత ఫిర్యాదు కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పోష్ చట్టం 2013 ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. ఫిర్యాదు పై కమిటీ నిర్ణీత కాలంలో విచారణ పూర్తి చేసి తగు చర్యలు తీసుకుంటుందని, అవసరమైతే పోలీస్ కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి కార్యాలయంలో, పని ప్రదేశాలలో అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని, మహిళలపై లైంగిక వేధింపుల నిరోధానికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ద్వారా విస్తృతస్థాయి లో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పోష్ చట్టం, అంతర్గత ఫిర్యాదు కమిటీ ఉద్దేశం, హక్కులు, ఫిర్యాదు విధానం, కమిటీ నిర్మాణం, బాధ్యతలు వంటి అంశాలపై అధికారులు, ఉద్యోగులకు స్పష్టమైన అవగాహన కల్పించడం జరుగుతుందని, కమిటీ వివరాలను నిర్దిష్ట ఫారం ద్వారా సేకరించి సంబంధిత సమాచారాన్ని షీ బాక్స్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ఇప్పటి వరకు 47 అంతర్గత ఫిర్యాదు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో ప్రభుత్వ జిల్లా స్థాయి కార్యాలయాల లో 30 కమిటీలు, ఉప జిల్లాస్థాయి కార్యాలయాలలో 16, ప్రైవేట్ సంస్థలు, షాపింగ్ మాల్స్, దుకాణాలలో ఒక కమిటీ పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ సంస్థలు తమ సంస్థలలో కమిటీలను ఏర్పాటు చేయాలని, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం, షీ బాక్స్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. పోష్ చట్టం అమలుతో మహిళలకు పని ప్రదేశాలు సురక్షితంగా మారుతాయని, ప్రతి మహిళ తన హక్కులను తెలుసుకొని ధైర్యంగా ముందుకు రావాలని తెలిపారు.

# మేయర్ అభ్యర్థి ప్రకటన పై మూడు పార్టీలు మౌనం?

**బీజేపీ ఆశలు నెరవేరానా!**

బీజేపీ పార్టీ మాత్రం కాంగ్రెస్,బిఆర్ఎస్ రెండూ ప్రజల విశ్వసనీయత కోల్పోయాయని లెక్కలు వేసుకుంటోంది.ఆ ఖాళీని తామే భర్తీ చేస్తామని,నిశ్శబ్ద వ్యూహంతో గెలుపు దిశగా పయనిస్తున్నామని నేతలు గుసగుసలు వినిపిస్తున్నాయి.కానీ ఈ వ్యూహం క్షేత్రస్థాయిలో ఎంత ప్రభావం చూపుతుందన్నది ఇంకా స్పష్టతకు రాలేదు.కొత్త వారికి అవకాశాలు పాతవారికి అసంతృప్తి కార్పొరేషన్ ఎన్నికలు కొత్త అభ్యర్థులకు అవకాశాల పండుగగా మారాయి. ముఖ్యంగా అధికార పార్టీలో ఇతర పార్టీల నుంచి చేరిన వారికి టికెట్లలో ప్రాధాన్యం పెరగడంతో,పార్టీలోని సీనియర్ కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారు.ఇది భవిష్యత్తులో పార్టీలో చీలికలకు దారి తీసే ప్రమాదం ఉందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**ఇండిపెండెంట్ అభ్యర్థులు ఓట్లు చీల్చే వ్యూహమా**

టికెట్ దక్కని కొందరు నేతలు "ప్రజాసేవే లక్ష్యం" అంటూ ఇండిపెండెంట్లుగా బరిలోకి దిగడం రాజకీయంగా చర్చనీయాంశమైంది.మరోవైపు,ప్రధాన పార్టీలకు చెందిన కొందరు నాయకులే ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబడి ఓట్లు చీల్చేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రజల్లో గుసగుసలు




వినిపిస్తున్నాయి.ఇది ప్రజాస్వామ్య నైతికతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. చివరికి తీర్పు ఎవరిది?ఈ రాజకీయ గందరగోళంలో అధికార పార్టీ నిర్ణయాలు ప్రతిపక్షాలకు ఊతమిచ్చినట్టే కనిపిస్తున్నాయి.అంతర్గత అసంతృప్తులు, వ్యూహాత్మక మౌనం,ఇండిపెండెంట్ ప్రయోగాల మధ్య చివరికి లాభపడేది ఎవరు అన్నది ప్రశ్నగా మిగులుతోంది. అయితే ఒక విషయం మాత్రం స్పష్టం.మంచిర్యాల ప్రజలు ఈసారి పార్టీ గుర్తు కంటే పనితనం,హామీల కంటే నమ్మకం,రాజకీయాల కంటే ప్రజాసేవను చూస్తారా?లేక మళ్లీ రాజకీయ లెక్కలకే ఓటేస్తారా?ఆ సమాధానం ఎన్నికల ఫలితాల వరకూ వేచి చూడాల్సిందే.

## ఎఫ్ డీ పీ టి ని అడ్డుకున్న ఇందిరమ్మ లబ్ధిదారుల

**జన్నారం,ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం తమకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తే ఇసుక రాకుండా అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని నిరసిస్తూ మంగళవారం ఇంజన్ పెల్లికి వచ్చిన ఎఫ్ డి పి టి శాంతారామ్ ను మురిమడుగు కొమురం భీమ్ చౌరస్తా వద్ద ఇందిరమ్మ లబ్ధిదారులు అడ్డుకున్నారు. ఇసుక లేకుండా ఇల్లు నిర్మాణం ఎలా చేస్తామని ఎఫ్డిపిటిపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇసుకపై తమకు కచ్చితమైన హామీని ఇవ్వాలని పట్టుపట్టారు. రేంజ్ కార్యాలయంలో అందరితో మాట్లాడతానని హామీ ఇచ్చిన ఎఫ్ డి పి టి కార్యాలయంకు రాకుండా వెళ్లిపోయారు.





## ఎన్నికల్లో మైక్ పర్మిషన్ దరఖాస్తుల వెల్లువ

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి03(ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కు ఫిబ్రవరి 11న జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మైక్ పర్మిషన్ దరఖాస్తుల వెల్లువ కొనసాగుతోంది.ఎన్నికల్లో పోటీ చేస్తున్న పలు రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ తమ డివిజన్లలో ఆటో రిక్షాల ద్వారా మైక్ ప్రచారం నిర్వహించేందుకు అనుమతులు కోరుతూ గత మూడు రోజులుగా కార్పొరేషన్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పిస్తున్నారు. మైక్ పర్మిషన్ పొందాలంటే అభ్యర్థులు నిర్దేశిత దరఖాస్తు ఫారం తో పాటు వెహికల్ ఆర్సీ కార్డు,ఫిట్నెస్ సర్టిఫికెట్,వాహన బీమా పత్రాలు,ఏసీపీ సంతకంతో ధృవీకరించిన దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుంది. అదేవిధంగా రోజుకు రూ.100 చొప్పున రామగుండం పోలీస్ కమిషనర్ పేరిట బ్యాంక్ చలానా చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.ఫిబ్రవరి 2వ తేదీ వరకు అందిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ ఇప్పటివరకు 50 మైక్ పర్మిషన్ లెటర్లు జారీ చేసినట్లు వెల్లడించారు.మైక్ సెట్ పర్మిషన్కు సంబంధించిన దరఖాస్తుదారులకు 24 గంటల్లోనే అనుమతి పత్రాలు అందజేస్తున్నామని కార్పొరేషన్ అధికారులు తెలిపారు. ఎన్నికల నిబంధనలు, నియమావళిని కచ్చితంగా పాటిస్తూ అభ్యర్థులు మైక్ పర్మిషన్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు సూచించారు.

## శిష్యునికి గురువు ఘన సన్మానం

**మంచిర్యాల, 3, ఫిబ్రవరి( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయు నిగా పదోన్నతి పై వచ్చిన 1992 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థి బండి రమేష్ ను విద్య బుద్ధులు నేర్పించిన గురువర్యులు , తెలంగాణ రాష్ట్ర పర్యావరణ చట్టం అథారిటీ రాష్ట్ర సభ్యులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, గుండేటి యోగేశ్వర్ పాఠశాలలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో కలిసి మంగళవారం ఘనంగా సన్మానం చేసి, పచ్చని మొక్కను అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ తమ గురువు శుభాశీస్సుల ను స్వీకరించారు. ఎంతో చరిత్ర గల ఈ పాఠశాల విద్యార్థులను ఉన్నత లక్ష్యంతో అన్ని రంగాల్లో ప్రతిభ చాటేలా, ఉత్తమ ఫలితాల సాధన ధ్యేయంగా విజయవంతంగా నిర్వహించాలని, పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని,పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జిల్లాలో నిరంతరం వాహనాల తనిఖీ నాకబందీ

**సమస్యాత్మక వార్డులపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి:ఎస్పీ**



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణను మరింత బలపరచే లక్ష్యంతో నేడు కాగజ్ నగర్ పట్టణంలోని కౌసర్ నగర్ లో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ పాల్గొన్నారు. ఫ్లాగ్ మార్చ్‌లో పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పట్టణంలోని కౌసర్ నగర్ లోని వార్డ్ లు 7,8,9,24 ల రహదారుల వెంట మార్చ్ కొనసాగించారు. ఎస్పీ గారు మాట్లాడుతూ.. ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛా యుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా జరగడానికి పోలీస్ భద్రత పూర్తిచేసినట్లు ఎస్పీ తెలిపారు. ప్రజల్లో నమ్మకం పెంపొందించడం, శాంతి పరిస్థితులను పర్యవేక్షించడం మరియు ఎన్నికల సమయంలో అసాంఘిక, అవాంఛనీయ చర్యలను అరికట్టడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని ఎస్పీ తెలిపారు. ఎవరైనా గందరగోళం సృష్టించడం, బెదిరింపులకు పాల్పడటం, అక్రమ ప్రవర్తనలు చేయడం లేదా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, ప్రచారాలు నిర్వహించరాదని అన్నారు. ప్రజలు ఎన్నికల నియమాలను పాటించాలని, డబ్బులు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆసిఫాబాద్, కాగజ్ నగర్ పట్టణాల పరిధిలో 4 ప్రధాన చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని అన్నారు. సమస్యాత్మక వార్డులపై ఎన్నికలకు పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని, పటిష్ట బందోబస్త్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజ భద్రతలకు భంగపరిచే ఏ చర్యలకైనా జిల్లా పోలీసులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేక కంట్రోల్ రూమ్ (8712670505 / 551) ఏర్పాటుచేసినట్లు ఎస్పీ తెలిపారు.జిల్లాలో నిరంతరం వాహనాల తనిఖీ నాకబందీ నిర్వహిస్తున్నట్లు, అనుమానిత వ్యక్తులు వాహనాల పట్ల క్షుణ్ణంగా పరిశీలిస్తున్నమని తెలిపారు. జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొల్పి, ప్రజలు భయభ్రాంతిలేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్ నందు కాగజనగర్ డిఎస్పీ వాహిదుద్దీన్, ఇన్స్పెక్టర్స్ ప్రేమ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్లు సుధాకర్, చంద్రశేఖర్, సందీప్,సురేష్, కళ్యాణ్,రాజు, అనిల్ పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలి

**ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శన**

**జిల్లా కలెక్టర్ కె. హరిత**



**ఆసిఫాబాద్,ఫిబ్రవరి 03, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వివిధ వార్డులు, పలు విభాగాలను పరిశీలించి, చికిత్స పొందుతున్న రోగులను వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రక్త నిల్వ గదిని పరిశీలించి వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై విచారించి వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేవారిలో సామాన్యులు, ఆదివాసి గిరిజనులు ఎక్కువగా ఉంటారని, వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. రోగుల ఆరోగ్య స్థితిగతులపై వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు ప్రవీణ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుబోద్ కుమార్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ




**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 3 ప్రజా జ్యోతి:** భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను రెబ్బెన మండల తహసిల్దార్ సూర్యప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత విద్యలో ముందుండి ఉపాధి, ఉద్యోగాలు సాధించాలని, సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ప్రభుత్వం నుంచి వచ్చే ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దేశ సేవలో మహనీయుల అడుగుజాడల్లో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం, మండల ఉపాధ్యక్షులు దోంగ్రే గజానంద్ తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల కార్పొరేషన్ లో బీజేపీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడం ఖాయం

**గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బీజేపీ జాతీయ కౌన్సిల్సభ్యులు**

**మంచిర్యాల, 3,ఫిబ్రవరి (ప్రజాజ్యోతి):** తొలిసారి జరుగుతున్న మంచిర్యాల కార్పొరేషన్ లో బీజేపీ పార్టీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడం ఖాయమని బీజేపీ జాతీయ కౌన్సిల్సభ్యులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంచిర్యాల బిజెపి కార్యాలయంలో మంగళవారం బిజెపి పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జరగనున్న మున్సిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్ లో బిజెపి పార్టీ పట్ల ప్రజల్లో మంచి ఆదరణ పెరిగిందని, చాలా చోట్ల తమ పార్టీ అభ్యర్థులు గెలిచే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్లో 60 డివిజన్లో బీజేపీ అభ్యర్థుల జాబితాను బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ప్రకటించి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కూడా పాల్గొన్నారు.

# ఫోటో &వీడియో గ్రాఫర్స్ జిల్లా జాయింట్ సెక్రటరీ గా వేణు



**జన్నారం,ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం రోజు జరిగిన ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ జిల్లా కార్యవర్గ సమావేశంలో జన్నారం మండలానికి చెందిన పోతు వేణుగోపాల్ ను జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ జాయింట్ సెక్రటరీగా నియమించినట్లు జిల్లా అధ్యక్షులు అప్పాసు రామన్న నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ సెక్రటరీ పోతు వేణు గోపాల్ ను ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ మండల అధ్యక్షుడు దుమల్ల ప్రశాంత్ మరియు మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు అభినందించారు

# కాంగ్రెస్‌లోకి భారీగా చేరిన హడ్కో, కంఠకాలనీ వాసులు

**ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి:** జిల్లా కేంద్రంలోని వార్డు నెంబర్ 16 హడ్కో కాలనీ, కంఠకాలనీ వాసులు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుర్గం రోజారమేష్‌ను బలపరుస్తూ పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం అజ్మీరా శ్యామ్ నాయక్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన చేరికల కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ సమక్షంలో, ముఖ్య అతిథిగా విచ్చేసిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ నూతనంగా చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, కాలనీ వాసులు, యువత, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు భారీ బలం

- 20, 21 డివిజన్లలో ఉత్సాహభరిత ప్రచారం
- 200 మందికి పైగా కాంగ్రెస్‌లో చేరిక



**మంచిర్యాల, 3,ఫిబ్రవరి,(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 20వ డివిజన్‌లో గంగరపు వెంకటేశ్వర్లు, 21వ డివిజన్‌లో జోగుల సదానందం లు ఎన్నికల ప్రచారంలో మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కార్పొరేటర్ అభ్యర్థుల చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై 20, 21 డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లో దాదాపు 200 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం 20వ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని నినదించారు.

# ఆత్రం సుగుణక్క నేతృత్వంలో వార్డు అభ్యర్థులకు వ్యూహ సూచనలు



**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 3ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయనున్న వార్డు అభ్యర్థులతో మంగళవారం డీసీసీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీర శ్యామ్ నాయక్, మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ హాజరై వార్డు అభ్యర్థులకు ఎన్నికల ప్రచార విధానం, ప్రజలతో మమేకం కావడం, పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ తీసుకెళ్లడం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. సభలో మాట్లాడిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తుందని, వార్డు సభ్యులు ఇంటింటా తిరిగి ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలి అని తెలిపారు. అలాగే, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పాలనలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాల్సిందిగా సూచించారు. ఆత్రం సుగుణక్క పేర్కొన్నది, ఐక్యతతో, క్రమశిక్షణతో పనిచేస్తే మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం అని. వార్డులవారీగా కేటాయించిన ఇంచార్జిలు, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి, కార్యకర్తల ఉత్సాహాన్ని మరింత పెంచి ప్రతి వార్డులో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పేదల గొంతుకగా సిపిఎం అభ్యర్థులను గెలిపించండి: దుర్గం దినకర్




**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో పేదల గొంతుకగా, ప్రజల సమస్యల కోసం పనిచేసే సిపిఎం (కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా) అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ మంగళవారం అభ్యర్థులను సమావేశం చేసి సూచించారు. 10వ వార్డు లో పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి జాడి భారత్ కు బి ఫారంలను అందజేస్తూ, దినకర్ అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికల్లో డబ్బు, మద్యం ద్వారా ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. అవనతి, అక్రమ విధానాల మధ్య ప్రజల సమస్యలను నిజాయితీగా, నెరవేర్చే విధంగా ఎర్రజెండా పార్టీ సిపిఎం మాత్రమే పనిచేస్తుందన్నారు. దీనితో పాటు, దినకర్ వ్యాఖ్యానించారు, "బూర్జువా పార్టీలు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ వేర్వేరు జెండాలు చూపించడమే; విధానాలన్నీ ప్రజలను మోసం చేసే విధంగానే ఉన్నాయి. మున్సిపల్ సమస్యలపై, కార్మికుల హక్కులపై, పేద విద్యార్థులకు హాస్టల్ భవనాలు, ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యాల ఏర్పాటు వంటి అంశాల్లో సిపిఎం నిరంతర కృషి చేస్తున్నారు." అలాగే, మున్సిపల్ లో పేదల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లే గొంతుకగా సిపిఎం పని చేస్తుందని, సమస్య పరిష్కారం కాకపోతే ప్రజా ఉద్యమాల ద్వారా పాలకులను బాధించడంలో కమ్యూనిస్టుల చరిత్ర ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుడిసెల కార్తీక్, నాయకులు నిఖిల్, మల్లేష్, శ్రీకాంత్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ 16 వ వార్డు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త బొజ్జ రాజయ్య కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశించి రాకపోవడంతో నిరాశ చెంది సుమారు 30 మందితోని బాల్క సుమన్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బాల్క సుమన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొజ్జ రాజయ్య మాట్లాడుతూ నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ తమను మోసం చేసిందని పార్టీని నమ్ముకుని పనిచేస్తే అవమానమే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. 16వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి నాని గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా నిలిచేది బిఆర్ఎస్ పార్టీయేనని అన్నారు అభివృద్ధిని కోరుకునే ప్రజలు, కాంగ్రెస్ పాలన వైఫల్యాలను గమనిస్తున్నారని అందుకే మళ్లీ బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని భారీ చేరికలు తప్పవని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్, మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, అలుగుల సత్తయ్య, అనిల్ రావు, యూత్ నాయకులు లక్ష్మీకాంత్, కొండ కుమార్, నాని, ఆర్నె సతీష్, దేవి సాయికృష్ణ, పిల్లి రవి తదితర నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచిర్యాల కార్పొరేషన్ స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

- పాల్గొన్న సుమారు 800 మంది విద్యార్థులు, యువకులు



**మంచిర్యాల, 3,ఫిబ్రవరి (ప్రజాజ్యోతి):** మంచిర్యాల కార్పొరేషన్ స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా క్రీడల అధికారి (డీడీ) శ్రీమతి సుజాత , జిల్లా యువజన క్రీడల అధికారి (డీవైఎస్ఓ) హనుమంత్ రెడ్డి , మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి మాళవి దేవి లు పాల్గొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ యాకుబ్ , పీఈటీఏ-టీఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రేణి రాజయ్య లు హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, యువకులు కలిపి సుమారు 800 మంది పాల్గొన్నారు. ఖో-ఖో (బాయ్స్ అండ్ గర్ల్స్), కబడ్డీ (బాయ్స్ అండ్ గర్ల్స్), వాలీబాల్ (బాయ్స్ అండ్ గర్ల్స్)తో పాటు అథ్లెటిక్స్ విభాగాల్లో సబ్ జూనియర్, అండర్-16, అండర్-18, అండర్-20 మరియు సీనియర్స్ (మెన్ అండ్ ఉమెన్) విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి, మంచిర్యాల కార్పొరేషన్ టీమ్‌ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, నందం శీను, సంతోష్, పాశం శీను, బోయిన్ శీను, విజయ్, వరలక్ష్మి, విఠల్, జ్యోతి, దేవేందర్, నరేందర్, అనిల్, శ్రీకాంత్, రవీందర్‌తో పాటు పలువురు కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బంబారా గ్రామంలో ఘనంగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమం

## చివరి రోజు ముగింపు కార్యక్రమాలు విజయవంతం

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆసిఫాబాద్ ఎన్ఎస్ఎస్ కన్వీనర్,ప్రిన్సిపాల్ కనకయ్య**




**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 :** వాంకిడి మండలంలోని బంబారా గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆసిఫాబాద్ ఆధ్వర్యంలో బంబారా రైతు వేదికలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీమ్) ప్రత్యేక సేవా శిబిరం మంగళవారం రోజున చివరి రోజు ఘనంగా ముగిసింది. గ్రామాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ఏడు రోజుల పాటు నిర్వహించిన ఈ సేవా శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ ముగింపు కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆసిఫాబాద్ ఎన్ఎస్ఎస్ కన్వీనర్, ప్రిన్సిపాల్ కనకయ్య అధ్యక్షత వహించగా, ప్రోగ్రామ్ ఆఫీసర్ దేవేందర్ ముఖ్యంగా పాల్గొని విద్యార్థులకు విలువైన మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా బంబారా గ్రామ సర్పంచ్ బెండరే కృష్ణాజీ,ఉపసర్పంచ్ జాడే సంతోష్ పంచాయతీ సెక్రటరీ దుర్గం ధర్మయ్య ముఖ్య అతిథులుగా హాజరై, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలను అభినందించారు. గ్రామాభివృద్ధిలో విద్యార్థులు చూపిన సేవాభావం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఏడు రోజులుగా కళాశాల అధ్యాపకులు,దుర్గం రాంచందర్, జూమిడి మారుతీ అధ్యాపకుల బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అయిన విద్యార్థులు,విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామానికి నిస్వార్థంగా సేవలందించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఎన్ఎస్ఎస్ బృందానికి హృదయపూర్వక స్వాగతం పలికి, పూర్తి సహకారం అందించారు. శిబిరం కాలంలో భాగంగా మెయిన్ రోడ్ నుంచి బంబారా గ్రామ పంచాయతీ వరకు,పరిసర ప్రాంతాలు, అలాగే గ్రామంలోని ప్రతి వాడ, వాడలో తిరుగుతూ పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్త తొలగింపు, డ్రైనేజీ కాలువల శుభ్రత, పాఠశాల ప్రాంగణం శుభ్రపరిచే కార్యక్రమాలను వాలంటీర్లు ఉత్సాహంగా చేపట్టారు.అలాగే గ్రామ ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యత, వ్యక్తిగత ఆరోగ్యం,పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని వక్తలు సూచించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కనకయ్య మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే ఎన్ఎస్ఎస్ యొక్క ప్రధాన లక్ష్యమని, చదువుతో పాటు సేవాభావాన్ని విద్యార్థుల్లో పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ ఉద్దేశమని తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రత,సామాజిక చైతన్యం పెరిగినప్పుడే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.అదే విధంగా, బంబార గ్రామాన్ని ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరానికి ఎంపిక చేయడం ఆనందంగా ఉందని, విద్యార్థులు చేసిన సేవలు గ్రామానికి ఎంతో ఉపయోగపడ్డాయని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ,విద్యార్థులు గ్రామంలో అడుగుపెట్టినప్పటి నుంచి గ్రామ వాతావరణంలో స్పష్టమైన మార్పు కనిపించిందని, పరిశుభ్రతతో పాటు సామాజిక అవగాహన పెరిగిందని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ బృందానికి గ్రామ ప్రజలంతా ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ విధంగా ఏడు రోజుల పాటు విజయవంతంగా కొనసాగిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం చివరి రోజు ముగింపు కార్యక్రమాలతో ఘనంగా ముగిసింది.



## అభయాంజనేయ స్వామి వార్షికోత్సవంలో శ్యామ్ నాయక్ ప్రత్యేక పూజలు

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి:** జిల్లా కేంద్రంలోని ఉత్తరవాహిని వాగు తీరాన వెలసిన 41 అడుగుల భారీ అభయాంజనేయ స్వామి విగ్రహ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేదమంత్రోచ్చారణల నడుమ స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అభయాంజనేయ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో బరిలో 240 మంది అభ్యర్థులు

**‹ వివిధ రాజకీయ పార్టీల నుంచి అభ్యర్థుల పోటీ**

**మంచిర్యాల,3, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు జరిగే 2026 రెండో సాధారణ ఎన్నికల్లో అభ్యర్థుల ఉపసంహరణ ప్రక్రియ మంగళవారం పూర్తయింది. ఈ నేపథ్యంలో తుది పోటీ అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారులు విడుదల చేశారు. మొత్తం 60 డివిజన్లలో ఉన్న మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో వివిధ రాజకీయ పార్టీల నుంచి అలాగే స్వతంత్రులుగా కలిపి మొత్తం 240 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు వివరాలు అధికారులు తెలిపారు. పార్టీల వారీగా వివరాలు... భారత జాతీయ కాంగ్రెస్ నుంచి 59 మంది, భారతీయ జనతా పార్టీ నుంచి 58 మంది, భారత్ రాష్ట్ర సమితి నుంచి 58 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి 8 మంది, బహుజన సమాజ్ పార్టీ నుంచి 7 గురు అభ్యర్థులు బరిలోకి దిగారు. ఇదే విధంగా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి 18 మంది, జనసేన పార్టీ నుంచి 4 గురు,, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) నుంచి 1 వ్యక్తి, సీపీఐ (ఎం) నుంచి 2 మంది, ఎంఐఎం నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఇతర గుర్తింపు పొందిన పార్టీల నుంచి 5 గురు, గుర్తింపు లేని ఇతర పార్టీల నుంచి 18 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. టీడీపీ, వైఎస్సార్సీపీ నుంచి ఒక్క అభ్యర్థి కూడా పోటీలో లేరని తెలిపారు.అన్ని పార్టీల నుంచి భారీ సంఖ్యలో అభ్యర్థులు పోటీ చేయడంతో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు హోరాహోరీగా సాగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.






## శివాలయానికి రూ.50 వేల విరాళం

**జైపూర్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జైపూర్ మండలంలోని ఇందారం గ్రామంలో భక్తిశ్రద్ధలతో శివాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 5వ వార్డు మెంబర్ బేధ దుర్గాప్రసాద్ లాస్య గ్రామ శివాలయ అభివృద్ధి కోసం రూ.50,000 (యాభై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు.శివుని కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో ఈ విరాళాన్ని అందజేసినట్లు వార్డు మెంబర్ తెలిపారు.గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నిరంతరం సహకరిస్తామని అన్నారు,శివాలయ అభివృద్ధికి విరాళం ఎంతో ఉపయోగ పడుతుందని గ్రామ పెద్దలు కొనియాడారు. మహా శివరాత్రి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భక్తి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ ఎండి. ఫయాజ్, ఉపసర్పంచ్ శివ, నామాల సాయికిరణ్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

## బెండర గ్రామంలో చేతి పంపు మరమ్మతులు పూర్తి

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి:** బెండర గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ బాగ్యశ్రీ మరియు ఉప సర్పంచ్ మోహార్లె రమేష్ ఆధ్వర్యంలో చేతి పంపుకు మరమ్మతులు (రిపేర్ పనులు) చేపట్టి పూర్తి చేశారు. గ్రామంలోని ప్రధాన ప్రాంతంలో ఉన్న చేతి పంపు కొంతకాలంగా పనిచేయకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిలో, గ్రామ పాలకవర్గం వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందితో మరమ్మతులు చేయించారు. దీంతో గ్రామస్తులు తాగునీటికి సంబంధించిన ఇబ్బందులు తొలగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాగ్యశ్రీ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు తాగునీరు అత్యవసరమని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉప సర్పంచ్ మోహార్లె రమేష్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి పనిచేస్తున్నామని తెలిపారు.



# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె! ఆశా వర్కర్ల హక్కుల కోసం



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** గ్రామాల గడపల్లో ఆరోగ్య దీపాలు వెలిగిస్తున్న ఆశా వర్కర్లు మరోసారి తమ హక్కుల కోసం పోరాట బాట పట్టారు. స్థిర వేతనం లేకుండా, ఉద్యోగ భద్రత లేకుండా, ఏళ్ల తరబడి సేవలందిస్తున్న ఆశా వర్కర్ల ఆవేదన ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సమ్మె రూపంలో బయటపడనుంది. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల వల్ల తమ జీవన భద్రత ప్రశ్నార్థకంగా మారిందని, ఇప్పటికీ స్వచ్ఛంద సేవకులుగానే చూడటం తీరని అన్యాయమని ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలురాత్రి తేడా లేకుండా ప్రజల ఆరోగ్యానికి సేవ చేస్తున్న తమకు కనీస స్థిర వేతనం కూడా లేకపోవడం గుండెను కలిచివేస్తోందని వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఈ సందర్భంగా పిలుపునిచ్చింది. ఆశా వర్కర్లకు స్థిర వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక రక్షణ కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో ఈ సమ్మెకు పిలుపునిచ్చినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో సిర్పూర్ టౌన్ మండలం లోనవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నవతకి సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసును అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి మాట్లాడుతూ.. 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్లు కార్మికుల హక్కులను హరిస్తున్నాయని విమర్శించారు. 2025 నవంబర్ 21న జారీ చేసిన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ వైపు నడిపించే విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పేదలకు పనికి గ్యారంటీ కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. కార్మికుల జీవన భద్రతను ప్రమాదంలోకి నెట్టే విధానాలను వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఆశా వర్కర్లను ఇప్పటికీ స్వచ్ఛంద సేవకులుగా పరిగణించడం అన్యాయమని పేర్కొన్న ఆయన, వారిని రెగ్యులర్ కార్మికులుగా గుర్తించి అన్ని కార్మిక హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కును గుర్తించాలని, 45వ, 46వ భారత కార్మిక సదస్సుల సిఫారసులను పూర్తిగా అమలు చేయాలని కోరారు. స్కీమ్ కార్మికుల కోసం ప్రత్యేక వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులరైజేషన్ జరిగే వరకు ఆశా వర్కర్లకు నెలకు రూ.26,000 కనీస స్థిర వేతనం, రూ.10,000 పెన్షన్ చెల్లించాలని తెలిపారు. పని గంటలను ఎనిమిది గంటలకు పరిమితం చేసి పనిభారాన్ని తగ్గించాలని, ఆశా వర్కర్లు మరియు వారి కుటుంబాలకు సమగ్ర వైద్య సదుపాయాలు కల్పించాలని అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్‌ను శాశ్వత ఆరోగ్య కార్యక్రమంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఆశా వర్కర్లకు ఒకే విధమైన పని పరిస్థితులు, సేవా నిబంధనలు అమలు చేయాలని, వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, సంవత్సరానికి 20 రోజుల సాధారణ సెలవులు, వేతనంతో కూడిన వైద్య సెలవులు కల్పించాలని కోరారు. రిటైర్మెంట్ ప్రయోజనాలు, పెన్షన్ ప్రకటించే వరకు పదవీ విరమణ విధించకూడదని స్పష్టం చేశారు. సీనియారిటీ ప్రాతిపదికన ఆశా వర్కర్లకు ఏఎన్ఎం పోస్టుల్లో పదోన్నతి కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జాతీయ కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపుకు అనుగుణంగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కేసర కవిత, నిర్మల, సునీత, శారద, సుజాతతో పాటు లోనవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ రంగస్వామి వెల్లడి

**ఖానాపూర్ ఫిబ్రవరి 3( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అక్రమ మద్యం పంపిణీ ఆస్కారం ఉన్నందున దాన్ని అరికట్టేందుకు నిఘా వేస్తున్నట్లు నిర్మల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రంగస్వామి తెలిపారు. నిర్మల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నిర్మల్,ఖానాపూర్ పట్టణాలలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయని అన్నారు ఎన్నికల వేల ఓటర్లని ప్రలోభ పెట్టడానికి ఎవరైనా అక్రమంగా మద్యం పంపిణీలు జరిపిన వారిపైన కఠిన చర్యలు తప్పవని తెలిపారు. అలాగే ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా మద్యం రవాణా చేసి నిల్వలు చేసిన వారిపై ఎన్ డి పి ఎల్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రంగస్వామి హెచ్చరించారు ఎన్నికల సమయాన ఎవరైనా మద్యం పంపిణీలు జరిపిన, మద్యం నిలువలు చేసిన తమకు సమాచారం అందించాలని ఈ మేరకు ఈ కింది సెల్ నెంబర్లను 8712658774 8712658791, 996666 8991, 9492129980, 95059 99365 ద్వారా సమాచారం ఇవ్వాలని సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని నిర్మల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రంగస్వామి తెలిపారు.



## జేసీబీ సహాయంతో మురికి కాలువలో ఉన్న చెత్త తొలగింపు

**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** మండలంలోని చామనపల్లి గ్రామం మధ్యలో ఉన్న కాలువ ఎన్నో ఏళ్లుగా చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు, పాముల బెడద ఉండేది. ఈ కాలువను మంగళవారం రోజున జేసీబీ సహాయంతో కాలువలో ఉన్న మురికి చెత్తను, చెట్లను, తొలగించి కాలువను శుభ్రపరిచారు. కాలనీ వాసులు గ్రామస్తులు కొత్తగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లక్ష్మి సుదర్శన్, ఉప సర్పంచ్ గంగారెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.



## హస్తం వదిలి పువ్వు చేతబట్టిన నాయకులు

**చేరికలతో బలం పుంజుకుంటున్న బిజెపి**

**మున్సిపాలిటీ పై కాషాయం జెండా ఎగిరేసే విధంగా అడుగులు**

**నిర్మల్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ పట్టణానికి చెందిన ముఖ్య నాయకులు నేరెళ్ల సాయి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. వారితో పాటు పట్టణానికి చెందిన ముఖ్య నాయకులు, యువకులు బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి బస్వపురం లక్ష్మీ నర్సయ్య , పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్ లో మొదటి,ద్వితీయ స్థానాల్లో మస్కాపూర్ విద్యార్థులు



**ఖానాపూర్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్టులో ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలిచారు. విద్యార్థులు ఎనగందుల జయంత్, నముండ్ల చరణ్ లను మంగళవారం పాఠశాలలో జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టపూర్వకంగా చదివి ఎదగాలన్నారు. జిల్లాస్థాయి స్థానాల్లో రాణించడం గర్వకారణం అని అన్నారు. గైడ్ టీచర్లు కుర్ర శేఖర్, రాపర్తి కిషన్ ప్రసాద్,మేకల చందన లను అభినందించారు. ఈ కార్యక్రమంలో బోనగిరి నరేందర్, తొంటి శంకర్, వెన్నం అంజయ్య,షేక్ ఇమ్రాన్, దొమ్మాట శోభారాణి,గడప దీప్తి, మహ్మద్ షఫీ తదితరులు పాల్గొన్నారు

## ఆలయ ఏఈఓ గా గంగా శ్రీనివాస్ బాధ్యతలు

**బాసర ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :** బాసర ప్రముఖ పుణ్యక్షేత్రం జ్ఞాన సరస్వతి ఆలయ ఏ ఈ ఓ గ గంగా శ్రీనివాస్ ఈరోజు పదవి బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పనిచేసిన ఏ ఈ ఓ సుదర్శన్ గౌడ్ కొమరవెల్లి ఆలయ ఏఈఓ గా బదిలి అయ్యారు ఆలయ ఏవో గా బాధ్యతలు స్వీకరించిన గంగా శ్రీనివాస్ కు ఆలయ కార్యాలయ సిబ్బంది అర్చకులు అభినందనలు తెలిపారు



# పారదర్శకంగా మున్సిపల్ స్వ తంత్ర అభ్యర్థులకు గుర్తుల కె టాయింపు

జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 3, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో అభ్యర్థులకు గుర్తుల కేటా యింపు ప్రక్రియను పూర్తి పార దర్శకంగా నిర్వహించాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారు లను ఆదేశించారు. మంగళ వారం స్థానిక టీటీడీసీలో రిట ర్నింగ్ అధికారులతో సమా వే శం నిర్వహించి నామినేషన్ల ఉపసంహరణ, బి-ఫారాల పరి శీలన, గుర్తుల కేటాయింపు త దితర అంశాలపై ఆయన పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడు తూనామినేషన్ల ఉపసంహరణ సమయంలో అనుసరించాల్సి న విధానం, రాజకీయ పార్టీలు సమర్పించే బి-ఫారాల పరిశీల నలో తనిఖీ చేయాల్సిన అంశా లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నామినేషన్ల ఉపసం హరణ గడువు ముగిసిన అ నంతరం వార్డుల వారీగా అభ్య ర్థులకు గుర్తుల కేటాయింపు



నిబంధనల ప్రకారం చేపట్టాల ని సూచించారు. ఎలాంటి పొర పాట్లు లేకుండా ఎన్నికల నియ మావళి మేరకు పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించా రు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, మున్సిపల్ కమిషనర్ రా జు, నోడల్ అధికారి ఫణీందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, రిట ర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలి





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 3 ,( ప్రజాజ్యోతి ):** పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో, పదవ తరగతి పరీక్షలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. దూఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలు సమీపి స్తున్నాయని, అన్ని ప్రభుత్వ బడుల్లో ప్రతిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయుల వంద శాతం హాజరు ఉండాలని అన్నారు. తరచూ బడికి రాని పిల్లల ఇండ్లకు వెళ్లి, వారి పోషకులతో మాట్లాడి తరగతులకు హాజరయ్యేలా చూడాలని చెప్పారు. ఎప్పటికప్పుడు పోషకులతో సమావేశం నిర్వహిస్తూ, వారి పిల్లల ప్రతిభకు సంబంధించి వివరాలను వారితో పంచుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి బోర్డు పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తూ, చదువులో వెనకబడిన పిల్లలు ముందుకు వెళ్లాలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఏ విద్యార్థి, ఏ సబ్జెక్టులో వెనకబడ్డారో తెలుసుకొని, వారి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని వివరించారు. పరీక్షల ఫలితాలు, హాజరు శాతం వివరాలు విద్యార్థుల ఫలితాలు, హాజరు శాతం తమకు అందజేస్తూ ఉండాలని చెప్పారు. అన్ని పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఎక్కువ మార్కులు వచ్చే ముఖ్యమైన పాఠాలు ఎక్కువగా చదివిపించాలని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, పరీక్షలపై భయం, ఒత్తిడి దూరం చేస్తూ వారిని ప్రశాంతంగా పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ భోజన్న, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వయోవృద్ధుల మంచిర్యాల సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో అనాధ ఆశ్రమములో వృద్ధులకు బ్లాంకెట్ల పంపిణీ

**మంచిర్యాల, 2, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో సోమవారం హెవెన్ అఫ్ హోప్ తిమ్మాపూర్ బొక్కలగుట్ట అనాధ ఆశ్రమములో వృద్ధులకు చలికాలము దృష్ట్యా 20 మంది వృద్దులకు బ్లాంకెట్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమములో తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య మంచిర్యాల జిల్లా అధ్యక్షులు సైండ్ల మొండయ్య, ప్రధాన కార్యదర్శి కే ఎ ఎస్ రెడ్డి అలాగే హెవెన్ అఫ్ హోప్ పాఠశాల తిమ్మాపూర్ బొక్కలగుట్ట ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి క్యారాలిన్ విగ్, డాక్టర్ రాధాకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ కె ప్రవీణ్ కుమార్



పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ సమాఖ్య మంచిర్యాల జిల్లా అధ్యక్షులు సైండ్ల మొండయ్య మాట్లాడుతూ , తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య మంచిర్యాల జిల్లా తరపున అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ముఖ్యంగా అనాధ ఆశ్రమములోని వృద్దులకు బ్లాంకెట్లు పంపిణీ చేయడం తమకు సంతోషంగా ఉన్నదని తెలిపారు .



# ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల బరిలో 56 మంది అభ్యర్థులు

**ఎన్నికల అసిస్టెంట్ అధికారి మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ వెల్లడి**

**ఖానాపూర్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీ ఎన్నికలు ఫిబ్రవరి11న జరగనున్న సందర్భంగా 12 వార్డులకు గాను వివిధ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు 102 మంది నామినేషన్లు దాఖలు చేసిన విషయం విధితమే అని ఎన్నికల అసిస్టెంట్ అధికారి ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు అయితే నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మంగళవారం నాటికి 102 లో 80 మంది అభ్యర్థులు కాగా 24మంది విత్డ్రా కాగా 56 మంది ఎన్నికల బరిలో మిగిలారు ఇందులో 12 వార్డుల్లో బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు 36 మంది కాగా బిఎస్పి పార్టీ2లో 4వ వార్డ్ 7వ వార్డు 2ఎంఐఎం 8వ వార్డు 12వ వార్డు 16 మంది స్వతంత్ర అభ్యర్థులు 12 వార్డుల్లో మిగులారనిఅన్నారు ఈ మేరకు పార్టీ గుర్తులతో సహా స్వతంత్ర అభ్యర్థులకు సైతం గుర్తులను కేటాయించి అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించామని కమిషనర్ సుందర్ సింగ్ అన్నారు

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక, మొరంలా, పట్టివేత జరిమానాతో వాహనాల విడుదల

**తాసిల్దార్ సుజాత రెడ్డి**

**ఖానాపూర్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ ప్రాంతంలో అక్రమంగా టిప్పర్లో మొరం, ఒక ట్రాక్టర్లో ఇసుకను తరలిస్తున్నట్టు సమాచారం అందడంతో రెవెన్యు సిబ్బంది వాటిని పట్టుకొని తరలించి స్థానిక కార్యాలయ ఆవరణలో సీజ్ చేసినట్లు తాసిల్దార్ సుజాత రెడ్డి తెలిపారు విచారణ అనంతరం ట్రాక్టర్ లోని ఇసుకను టిప్పర్ ల్లోని మోరాన్ని తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో డంపు చేసి ఒక్కొక్కరికి ఐదువేల చొప్పున జరిమానా విధించి వాహనాలను వదిలేసినట్లు తెలిపారు అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక, మొరాన్ని తరలించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

**బోథ్, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** సోనాల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు అదే మండల కేంద్రానికి చెందిన కచ్చకాయల హరీష్ యువ నాయకుడి ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి బలరాం జాదవ్ తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి విద్యార్థులనుదేశించి పలు సూచనలను సలహాలను అందించారు. అలాగే కెరీర్ కౌన్సిలర్ గా హాజరైనటువంటి చెట్లపల్లి సంతోష్ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం తో పాటు పదవ తరగతి తర్వాత ఎంచుకునే కోర్సులు,ఉద్యోగ అవకాశాల గురించి సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు కచ్చకాయల హరీష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. అని మీరందరూ మంచిగా చదువుకొని మంచి క్రమశిక్షణతో ఉన్నత స్థానంలో ఉండాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కెరీర్ కౌన్సిలర్,దేవా ఏ ఓ,కోస్మెట్ శుద్ధోధన్,మునిగెల యోగిత, సుభాష్ సూర్య,బోరె రవి, ఉపాధ్యాయులు,గ్రామ యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహా భాగ్యం దిశలో బట్టువర్ సంతోషం.




మావల ఫిబ్రవరి 3,(ప్రజ్యాజ్యోతి ): ఆదిలాబాద్ జిల్లా కె.ఆర్. కె, కాలనీ కి చెందిన బట్టువర్ సంతోష్ ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాల కోసం ప్రయత్నించి చివరికి ఒక చిన్న ఆలోచనతో ఒక చిరు వ్యాపారాన్ని ప్రారంభించాడు, మారుతున్న కాలముతో పాటు జీవన శైలిని దృష్టిలో ఉంచుకొని, సంతోష్ నూతనంగా ఆర్గానిక్ కూరగాయలు, పండ్లతో తయారు చేసిన పండ్ల రసాల వ్యాపారం మొదలు పెట్టి ఆదిలాబాద్ జిల్లా ప్రజల మననాలు పొందుతున్నాడు, వీటిలో ప్రత్యేకంగా ఉసిరికాయ దోసకాయ కాకరకాయ గోధుమకు సంబందించిన గడ్డి, బూడిగుమ్మడికాయ ముల్లంగి రానపల మునగాకు క్యారెట్ దొండకాయ సొరకాయ వంటి 23 రకాల కూరగాయల రసాలతో పాటు,బంక (గోండ్ కత్తిరా) అనేది చాలా ప్రత్యేక మైన జ్యూస్గా పరిగనిస్తున్నారు, పలు ప్రత్యేకమైన కూరగాయల రసాలతో ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో, ఆ రసాలు తాగడం వలన ఎటువంటి లాభాలు శరీరానికి చేకూరతాయో వివరణ ఇస్తూ ఒక చిన్న పాటి పట్టికను సైతం తనయొక్క వ్యాపార రంగంలో ఏర్పాటు చేసాడు,ఉదయం నుండి పాదాచరులు సైతం ఈ కూరగాయలు, పండ్ల రసాలను సేవించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముందంజలో ఉంటూన్నారు, ఇటువంటి ఆలోచనతో తనదైన శైలిలో వ్యాపారాన్ని ముందుకు తీసుకెలుతునటువంటి సంతోష్ కు పలువురు ప్రశంశాల వర్షం కురిపించారు, తన యొక్క వ్యాపార రంగానికి సహకరిస్తునటువంటి కొనుగోలుదారులకు బట్టువర్ సంతోష్ కృతజ్ఞతలు తెలిపాడు.

## కాలువలో పూడికతీత

బోథ్, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి): బోథ్ మండల వరప్రదాయని కరత్వాడ ప్రాజెక్టు కుడి కెనాల్ లో పేరుకుపోయిన పూడికను రైతుల సహకారంతో పోచ్చర గ్రామానికి చెందిన పన్నాల శమేందర్ రెడ్డి గ్రామ శివారులో రైతుల సహకారంతో కాలువలోని పూడికను తీయించారు. ముఖ్యంగా దీనివల్ల నీటిపారుదలకు ఎటువంటి ఆటంకం లేకుండా అలాగే ప్రస్తుత రబి జొన్నపంట కు ఎంతగానో ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో రైతుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తీయించినట్లుగా పేర్కొన్నారు. దీంతో రైతులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో , కుంట జనార్దన్ రెడ్డి, మోర్ హరీష్ లు పాల్గొన్నారు.






## ఎమ్మెల్యే మటాను బెకాతర్ చేసి బిఎస్పీలో చేరిక

**మాజీ వార్డు,తాజా మాజీ కౌన్సిలర్ దంపతులు పరిమిలత సురేష్ లు.**

ఖానాపూర్ ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 3 గంటల వరకే నామినేషన్ ఉపసంహరణలు పూర్తి కావడంతో స్థానిక ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొజ్జు పటేల్ ఇక్కడే మకాం వేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు రెబెల్ గా పోటీలో నిలవడంతో వాళ్లని ఒక్కొక్కరిగా సముజాయించి పార్టీ బలోపేతానికి కృషి చేశారు ఈ ప్రకారం కాంగ్రెస్ పార్టీకి చెందిన తాజా మాజీ ఐదవ వార్డ్ కౌన్సిలర్ పర్మి లత, సురేష్ ప్రస్తుత 7 వార్డు కౌన్సిలర్ గా నామినేషన్ వేసిన దర్మిల పార్టీ పరంగా సురేష్ ఇంటికి వెళ్లి పలు విధాలుగా సంజాయిస్తూ అధికార కాంగ్రెస్ ప్రభుత్వం లో భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామన్న ఎమ్మెల్యే మాటఇచ్చిన బె ఖాతార్ చేసి మాయావతి పార్టీ బహుజన సమాజ్.బీఎస్పీ పార్టీలో సురేష్ దంపతులు మంగళవారం చేరారు పర్మి సురేష్ మాజీ వార్డ్ మెంబర్ కాగా పరిమి లత తాజా మాజీ ఐదవ వార్డ్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశామని 7వార్డ్ అభ్యర్థిగా నామినేషన్ వేశామని బరిలో ఉంటామని సురేష్ ప్రకటనలో తెలిపారు బడుగు బలహీనవర్గాలకు బి ఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ వల్ల ఎలాంటి లబ్ధి చేకూరదని తమను7వార్డులో బలపరచాలని ఈ సందర్భంగా కోరారు




## ఘనంగా ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం

సారంగాపూర్, ఫిబ్రవరి 03,ప్రజా జ్యోతి : చిత్తడి నేలల దినోత్సవ సందర్భంగా జామ్ గ్రామ జిల్లాపరిషత్ పాఠశాల లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా నిర్మల్ అటవీ క్షేత్రాధికారి రామకృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిత్తడి నేలల, వాటి సంరక్షణ జీవవైద్యంలో దాని ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి,గ్రామ సమీపంలోని చెరువు వద్దకు విద్యార్థులను తీసుకెళ్లి చిత్తడి నేలలను చూపించి జీవవైద్యంలో వాటి పాత్రను తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ ఉప క్షేత్రాధికారి మహమ్మద్ నజీర్ ఖాన్,ఎఫ్ ఎస్ ఓ రషీద్,ఎఫ్ బి ఓ లు సుజాత, వెన్నెల, స్రవంతి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో

## కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ కౌన్సిలం దంపతులు పర్మి లత సురేష్ లను సస్పెండ్ చేసిన పార్టీ మండల అధ్యక్షులు దానికేని దయానంద్



ఖానాపూర్ ఫిబ్రవరి3( ప్రజాజ్యోతి) : ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా పార్టీ అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జపటేల్ సమన్వయం చేసిన పార్టీ వ్యతిరేక కార్యఫలాలకు పాల్పడిన ఖానాపూర్ మున్సిపల్ తాజా మాజీ ఐదవ వార్డ్ కౌన్సిలర్ పర్మి లత సురేష్ దంపతులను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనికేని దయానంద్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పార్టీకి వ్యతిరేకంగా నామినేషన్ వేసిన దరఖాస్తు విరమించుకోవాలంటే పార్టీ ఆదేశాలను బేఖాతర్ చేయడంతో సస్పెండ్ చేశామని వివరించారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్, మున్సిపల్ మాజీ చైర్మన్ అంకం రాజేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కావాలి సంతోష్, వెంకటప్పయ్య, మాధవ్, శంకర్, బొడ్డు గంగన్న, గోవింద్, అర్జున్ పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు

## స్నేహమంటే ఇదేరా

సారంగాపూర్, ఫిబ్రవరి 03, ప్రజా జ్యోతి: 33 సంవత్సరాల తర్వాత అడెల్లి పోచమ్మ దేవాలయ సన్నిధిలో కలుసుకున్న 1992 1993 పదవ తరగతి బ్యాచ్. ఒకరికి ఒకరు ఆప్యాయంగా పలకరిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.



# డ్రైవర్లు వాహన నియమ ని బం ధనలు పాటించాలి





**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**84 మంది డ్రైవర్లకు ఉచితం గా కంటి అద్దాలు**

**"అరైవ్ ఆలైవ్" లో భాగంగా ఉచిత కంటి అద్దాలు అందజే త**

**పాల్గొన్న ఆటో, టాక్సీ, వాహన డ్రైవర్లు**

**డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ లో డింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రై వింగ్,ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చే యవద్దని సూచన**

**సహకరించిన కార్తీక్ ఆప్టికల్స్ యజమాని హన్మండ్లు**

**రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించడానికి నూతన విధానం**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 3, (ప్రజా జ్యోతి):** "అరైవ్ అలైవ్" లో భాగంగా గత నెల 21న రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జరిగిన ఉచిత కంటి పరీక్షల్లో భాగంగా పరీక్షలలో కంటి సమ స్యలు ఉన్న వాహన డ్రైవర్లకు ఈరోజు పోలీసు ముఖ్య కార్యా లయం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ 84 వాహన డ్రైవర్లకు ఉచితంగా కంటి అ ద్దాలను అందజేశారు. ఈ సం దర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడు తూ ముఖ్యంగా ఆటో డ్రైవర్లు వాహన నియమనిబంధనలు పాటించాలని, ప్రమాదాల ని వారణకు ప్రతి ఒక్కరు కృషి చే యాలని తెలిపారు. మంచి కం టి చూపు ప్రమాదాల నివారణ కు దోహదపడుతుందని, జిల్లా పోలీసు శాఖ తరపున, పట్ట ణం లోని ప్రైవేటు కార్తీక్ ఆప్టిక ల్స్ యజమాని పొలసాని హ నుమాన్ లు యాదవ్ సహకా రంతో ఉచితంగా కంటి అద్దాల ను డ్రైవర్లకు అందజేయడం జరిగింది. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, ప్ర యాణికుల ప్రాణాలు మీ చేతి లో ఉంటాయని వాటిని దృష్టి లో పెట్టుకొని, ప్రమాదాల ని వారణకు జిల్లా పోలీసుల సూ చనలు పాటిస్తూ ప్రాణానష్టాన్ని తగ్గించాలని సూచించారు. వా హనాలు, ఆటోలు, టాక్సీలు రాంగ్ సైడ్ ప్రయాణించడం వ ల్ల ప్రమాదాలకు గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటా యని రాంగ్ సైడ్ ప్రయాణాన్ని మానుకోవాలని సూచించారు. ముఖ్యంగా జాతీయ రహదారు లపై సైన్ బోర్డులు, వేగ నియం త్రణ బోర్డులు ఉన్న సందర్భం లో వాహన వేగాన్ని తగ్గించాల ని, అతివేగం ప్రమాదాలకు కా రణమవుతుందని తెలిపారు. పట్టణంలోని ఆటోలు అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకున్న సందర్భంలో వారి పై చర్యలు తీసు కోబడ తాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎ ల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరా జు, పోలీస్ అసోసియేషన్ అ ధ్యక్షుడు పెంచల వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# మహిళల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, పరిష్కరించేలా కృషి చేయాలి

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 3, (ప్రజా జ్యోతి)శ్రీ:** మహిళలకు భద్రతగా రక్షణగా ఆదిలాబాద్ "షీ టీం" అం డగా ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలి పారు. ముఖ్యంగా ఆదిలాబాద్ షీ టీం బృందం, పోలీస్ అక్క విస్తృతంగా జిల్లావ్యాప్తంగా గ్రా మ, గ్రామాన, కళాశాలలో, పా ఠశాలలో ప్రతి ఒక్క విద్యా సం స్థల లో అవగాహన కార్యక్రమా లు నిర్వహిస్తూ ప్రజల ద్వారా విద్యార్థుల ద్వారా విశేష స్పం దనను అందుకుంటుంది. మ హిళలకు అండగా, రక్షణగా, ధైర్యంగా ఆదిలాబాద్ షీ టీం బృందం విధులను నిర్వర్తిస్తుం దని తెలిపారు. నెల రోజులలో ఆదిలాబాద్ జిల్లా షీ టీం బృం దానికి 47 కాల్ రాగా అందులో 27 కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నెల రోజులలో 3 ఎఫ్ఐఆర్ కేసులు నమోదు చేసినట్లు, అదేవిదం గా పోలీస్ అక్క ద్వారా 3 ఈ పెట్టి కేసులతో, వేధింపులను అరికట్టే దిశగా కృషి చేయడం జరుగుతుంది. నెల రోజులను 45 గ్రామాలను సందర్శించి 56 అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. నెల రోజులలో ఆదిలాబాద్ షీ టీం బృందం హాట్స్పాట్లను తనిఖీ చేసి మహిళలను యువతులను వేధిస్తున్న 51 రెడ్ హ్యాండెడ్ గా వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. బాధితులు మహిళలు యువతులు ఎలాంటి సందర్భంలోనైనా బాల్యవివాహాలు జరుగుతున్న నిర్భయంగా ఆదిలాబాద్ షీ టీం బృందం 8712659953 నెంబర్ ద్వారా సంప్రదించవలసిందిగా తెలిపారు. ఎలాంటి అత్యవసరం సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చు అన్నారు. షీ టీం బృందాలు జిల్లాలోని ప్రతి ఒక్క కళాశాల నందు



పాఠశాలనందు సందర్శిస్తూ విద్యార్థినిలకు ప్రస్తుత సమాజంలో ఎదురవుతున్న నేరాలపై పూర్తి అవగాహన కల్పించారు, అదేవిధంగా సైబర్ క్రైమ్ ద్వారా మహిళలకు వేధింపులు, మహిళలు మోసపోతున్న తీరులను వివరిస్తూ చైతన్య పరచడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా షీ టీం బృందా సభ్యులకు అతివల మోసపోతున్న మరియు బాధింపబడుతున్న సందర్భాలలో ముఖ్యమైనది, పెళ్లికి మునుపు ప్రేమ పేరుతో కొందరు ప్రేమికులు ఫోటోలు వీడియోలు తమ సరదా కోసం తీస్తూ తదుపరి ప్రేమ విఫలమైన కారణంగా మహిళలకు బ్లాక్మెయిలింగ్ చేస్తూ, వేధింపులు చేస్తూ ఉండడం జరుగుతుందని వాటిపట్ల మహిళలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి చెడు మార్గంలో పయనించకుండా, సక్రమంగా ఉండాలని సూచించారు. ఆదిలాబాద్ షీ టీం బృంద సభ్యులు ఎఎస్ఐ సుశీల, హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ పాల్గొన్నారు.




# సూక్ష్మ పరిశీలకులు విధులపై పూర్తి అవగాహనతో పనిచేయాలి

**లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీఈవో భోజన్న**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 3 ,( ప్రజాజ్యోతి ).:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్లు) కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నందున తమ విధులపై స్పష్టమైన అవగాహనతో, నిష్పక్షపాతంగా పనిచేయాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారు మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహించే మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన నియమాలు, పోలింగ్ కేంద్రాలలో పర్యవేక్షణ విధానం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, పోలింగ్ ప్రక్రియలో జాగ్రత్తలు వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా సూక్ష్మ పరిశీలకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి ప్రక్రియను నిశితంగా గమనిస్తూ, ఏవైనా అసాధారణ పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. మైక్రో అబ్జర్వర్లు క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ఎన్నికల స్వచ్ఛతను కాపాడటంలో తమ వంతు బాధ్యతను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**నిర్మల్, ఫిబ్రవరి 03 ( ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్మల్ పట్టణంలో కాషాయ జెండా ఎగరేసేవిధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా పట్టణంలోని నాయుడువాడ, రాంరావ్ బాగ్, బంగల్పేట్, వెంకటాద్రిపేట్ కాలనీల్లో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, అమలు కానీ బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారని అన్నారు. బీజేపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, నిర్మల్ మున్సిపల్ పై కాషాయ జెండా ఎగరేసేవిధంగా కృషి చేయాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముస్లిం అంటే కాంగ్రెస్ – కాంగ్రెస్ అంటే ముస్లిం అనడంలో అంతర్యం ఏమిటో అర్థం అవుతుందని అన్నారు. నాయుడివాడ అభ్యర్థి సాధం స్వప్న అరవింద్ ని, రాంరావ్ బాగ్ అభ్యర్థి గా శ్రీరామోజీ నరేష్ ని, బంగల్పేట్ అభ్యర్థి గా బిట్లింగ్ నవీన్ ని, వెంకటాద్రిపేట్ అభ్యర్థి గా కూన శశాంక్ ని కమలం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

